GOVERNMENT DEGREE COLLEGE
NARASANNAPETA - SRIKAKULAM DIST- 532421
(Affiliated to Dr.B.R.Ambedkar University,Etcherla -Srikakulam Dist.)
Accredited with NAAC - "B" Grade

# Nashamukta Bharat Abhiyaan 2026 Activities

**Date : 20.06.2026**
As apart of Nashamukta Bharat Abhiyaan students and staff successfully completed both the online and off line pledge taking activities, reaffirming their commitment to a drug free nation.




**Date:21.06.2026**
A Yoga for wellness-"Say No To Drugs" program was conducted under Nasha Mukth Bharat Abhiyan to promote healthy living and mental well being because through yoga students can lead a balanced life and stay away from substance




**Date : 22.06.2026**: As a part of Nasha Mukta Bharat Abhiyaan sports activities were conducted to promote fitness discipline and team work among the students which helps them to adopt healthy habits and "SAY No TO DRUGS" fostering a strong and healthier nation




**Date:23.06.2026 :** As a part of Nasha Mukta Bharat Abhiyaan an Essay writing competition was conducted to encourage students to reflect on the harmful effects Of substance abuse and Importance of a drug free society






**Date : 23.06.2026 :** Awareness Campaign on Drug Abuse by NMBA 2026 posters were displayed in and around the College road by students and staff.






**Date 24.06.2026**, As part of the Nasha Mukht Bharat Abhiyan, an awareness programme on drug abuse was conducted with the participation of Excise Department CI Sri T.V.A. Naidu, District Task Force SI Sri B. Appa Rao, and Principal Dr. P. Latha. The speakers highlighted the severe legal consequences of drug abuse and trafficking, emphasizing that involvement in drug supply can destroy careers, futures, and families. Let us choose health, responsibility, and a drug-free future.Placards were displayed with slogans. on this occasion a Pledge was taken by all the staff and students against the responsibility for a Drug free nation.






**Date:25.06.2026** Under the Nasha Mukt Bharat Abhiyan, Narasannapeta CI Sri M. Srinivas Rao and SI Sri B. Ganesh created awareness among students on the dangers of drug abuse. A rally and human chain were organized at the crossroads, where students displayed placards and raised slogans for a drug-free nation.











**విశాలాంధ్ర**

# డ్రగ్స్ రవాణాపై పై విద్యార్థులు, పోలీసులకు సమాచారం అందించాలి : సిఐ ఎం.శ్రీనివాసరావు



విశాలాంధ్ర-నరసన్నపేట: నేటి సమాజం లో మాదకద్రవ్యాల రవాణాపై యువత అప్రమత్తంగా ఉండి, పోలీసులకు సమాచారం అందించాలని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎం. శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాలపై నషా ముక్తు భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే శ్రీకాకుళం జిల్లా ఎస్పీ, కే.వీ.మహేశ్వర్ రెడ్డి హెల్మెట్ వినియోగంపై ప్రారంభించిన అభయం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు విద్యార్థులతో పోలీస్ అధికారులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక సిబ్బంది ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సీ.ఐ, శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అనంతరం ఎస్సై, బి. గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు తాము కోరుకున్న రంగాల్లో లక్ష్యాలను సాధించేందుకు యోగ, ధ్యానం, ప్రాణాయామం చేయాలన్నారు. దీనివలన చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, యువతతో డ్రగ్స్ కు దూరంగా ఉంటామని, ద్విచక్ర వాహన ప్రయాణంలో హెల్మెట్లు ధరిస్తామని సీఐ, శ్రీనివాసరావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్, డా. పి. లత, వైస్ ప్రిన్సిపాల్, శాంతి హేమ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**'మాదక ద్రవ్యలా నిర్మూలనకై అందరు సహకరించాలి'**

SKLM: నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక CI శ్రీనివాసరావు, SI గణేష్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. వాటి నిర్మూలనకు అందరూ సహకరించాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలన్నారు.

**మీ 24 న్యూస్** | **శ్రీకాకుళం** జిల్లా వార్త

## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



**మీ24న్యూస్, జూన్ - 20**

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'నషా ముక్త్ భారత్'నరసన్నపేట : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.లత పిలుపునిచ్చారు. శనివారం కళాశాల ఆవరణలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' (వ్యసన ముక్త భారత్) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల జీవితాలు ఎలా చిన్నాభిన్నం అవుతున్నాయో విద్యార్థులకు వివరించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందోని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వ్యసనాలపై పోరాడాలని కోరారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

**సూర్య**
26 Jun 2026 - Page 16

# మత్తుకు చిత్తు కావొద్దు...

**– సి.ఐ, ఎం. శ్రీనివాసరావు..– "డిగ్రీ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ "**



నరసన్నపేట, జూన్ 25, మేజర్‌న్యూస్:నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం "నషా ముక్త్ భారత్ అభియాన్ " అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ పెద్దాడ లత అధ్యక్షతన నిర్వహించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వ్యక్తిగత కారణాలు, ఆర్థిక సామాజిక ఆరోగ్యపరమైన సమస్యల గురించి ఈ కార్యక్రమంలో వివరించారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస కావడం వారి వ్యక్తిగత సమస్యయే కాదని, కుటుంబము సమాజము ప్రభుత్వానికి కూడా సమస్యనని, ప్రజలు మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగము, రవాణాపై సమాచారాన్ని పోలీస్ అధికారులకు చెప్పాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు నిరంతర అప్రమత్తతో ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగము, రవాణా, నిలువలపై సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి బాధ్యతాయుత పౌరులుగా ఉండాలన్నారు. మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మత్తుకు దూరంగా ఉండాలని అన్నారు. ఎస్సై బి. గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు అభిరుచి గల రంగాలలో నైపుణ్యాలు సాధించాలని, చదువుపై శ్రద్ధ చూపి ముందుకు సాగాలని, మత్తు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వ్యాయామము, యోగ, ధ్యానము మొదలగు ప్రక్రియల ద్వారా కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ, పుస్తకాలతో స్నేహం చేయాలన్నారు. అనంతరము అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల రవాణా వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులచే వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో పాటు వైస్ ప్రిన్సిపల్ శాంతి హెమ్,అధ్యాపకులు పవిత్ర, డిల్లేశ్వరరావు, నాగరాజు, కృష్ణవేణి, తేజ, త్రినాధరావు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నశా ముక్త్ భారత్ అభియాన్" అవగాహన కార్యక్రమం





ఉత్తరాంధ్ర న్యూస్ నరసన్నపేట : నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "నశా ముక్త్ భారత్ అభియాన్" (మాదక ద్రవ్యాల రహిత భారతం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యువతలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లత మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ, సామాజిక జీవితాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, మాదక ద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాల పెరుగుదల వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఎవరైనా మాదక ద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎస్సై బి.గణేష్ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టపరమైన పరిణామాల గురించి వివరించారు. విద్యార్థులు మంచి అలవాట్లు పెంపొందించుకోవడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ప్రారంభించిన అభయం కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించి హెల్మెట్ వినియోగం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రాణాలను కాపాడు కోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా చైతన్య పరచాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. "డ్రగ్స్‌కు దూరంగా ఉండండి ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించండి" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# మత్తుకు దూరంగా ఉండాలి



నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గోడపత్రికలు ప్రదర్శిస్తున్న ప్రిన్సిపల్, సీఐ

నరసన్నపేట, పాతపట్నం, టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: మత్తుకు యువత దూరంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లత సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ వెంకటప్పలనాయుడు పాల్గొన్నారు. ★ మత్తుకు విద్యార్థులు దూరంగా ఉండాలని పాతపట్నం ఎక్సైజ్ ఎస్సై బి.శ్రీనివాసరావు అన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ రత్నకుమారి, ఎంఈవో తిరుమలరావు పాల్గొన్నారు. ★ మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ తెలిపారు. కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు.


సూర్య
www.suryaa.com
25 Jun 2026 - Page 8


**– ఎక్సైజ్ సీఐ టీవీ ఏ నాయుడు..**



**నరసన్నపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:**నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నషా ముక్త్ భారత్ అభియాన్" అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. యువత మాదక ద్రవ్యాల వినియోగము, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలకు బానిసలు కావడం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంపాల్గొన్న ప్రిన్సిపల్ పెద్దాడ లత యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విచ్చలవిడి మహాదేక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించాలని అన్నారు. ప్రజలు నిరంతర అప్రమత్తతతో,మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులకు సమాచార ఇవ్వాలని ఎక్సైజ్ సి.ఐ, టీ.వీ.యే నాయుడు అన్నారు. ఎక్సైజ్ ఎస్ఐ బి అప్పారావు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు , నిర్దిష్ట గమ్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని, యోగా ధ్యానము ఒంటి కార్యక్రమాలతో మానసిక ఆందోళనకు దూరంగా ఉండాలని అన్నారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

మీ24న్యూస్ | శ్రీకాకుళం
జిల్లా వార్త

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరం




**మీ24న్యూస్, జూన్ - 24**

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.వి.ఎ. నాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ బి. అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. లత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.




## యువత మత్తుకు దూరం ఉండాలి: నరసన్నపేట సీఐ

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ పెద్దాడ లత యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులకు సమాచార ఇవ్వాలని ఎక్సైజ్ సి.ఐ, టీ.వీ.యే నాయుడు అన్నారు. విద్యార్థులచే మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఎక్సైజ్ ఎస్.ఐ, బి.అప్పారావు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## నరసన్నపేట: చెడు వ్యసనాలతో జీవితం నాశనం.. ఎక్సైజ్ సీఐ

చెడు వ్యసనాలతో నేడు విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఎక్సైజ్ శాఖ సీఐ వెంకట అప్పలనాయుడు, టాస్క్‌ఫోర్స్ ఎస్సై అప్పారావు అన్నారు. బుధవారం నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ లత ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాల జోలికి పోవద్దని దాని వలన ఎన్నో నష్టాలు ఏర్పడే పరిస్థితి వస్తుందని సూచించారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మీ 24 న్యూస్ | శ్రీకాకుళం
జిల్లా వార్త

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**మీ24న్యూస్, జూన్ - 23**

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పి.లత, వైస్ ప్రిన్సిపాల్ డా. శాంతి హేమ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కాలేజీ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో పోస్టర్ ప్రెజెంటేషన్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్"..



నరసన్నపేట, జూన్ 23 ,మేజర్‌న్యూస్:నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్ ' కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ప్రజెంటేషన్, వ్యాసరచన పోటీలను మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. కళాశాల విద్యార్థులు అధ్యాపకులు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కళాశాల రోడ్, కూడలి వద్ద పోస్టర్ ప్రదర్శన చేస్తూ మత్తు పదార్థాలు వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. 'అక్రమ మాదకద్రవ్యాల రవాణా వినియోగము నిరోధించడం వల్ల ఆరోగ్యవంతమైన, సురక్షితమైన సమాజం ఏర్పడుతుందని' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల అక్రమ



రవాణాను నిరోధించాలని, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించి చైతన్యవంతం చేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత అన్నారు. మానసిక ఒత్తిడి విడనాడి, అనవసర భయాలకు లోను కాకుండా, సరైన వ్యాయామం పద్ధతులు పాటిస్తూ, యువత ముందుకు సాగాలని, మాదకద్రవ్యాల జోలికి పోకూడదని వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త పవిత్ర, అధ్యాపకులు రవికుమార్, అప్పాజీరావు, శ్రీనాథరావు, నాగరాజు, దిల్లేశ్వరరావు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మీ 24 న్యూస్ | శ్రీకాకుళం
జిల్లా వార్త

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరం




**మీ24న్యూస్, జూన్ - 24**

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.వి.ఏ. నాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ బి. అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. లత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

# మత్తుకు దూరంగా ఉండాలి



నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గోడపత్రులు ప్రదర్శిస్తున్న ప్రిన్సిపల్, సీఐ

నరసన్నపేట, పాతపట్నం, టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: మత్తుకు యువత దూరంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లత సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నషా ముక్త్ భారత్ అబియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ వెంకటప్పలనాయుడు పాల్గొన్నారు. ★ మత్తుకు విద్యార్థులు దూరంగా ఉండాలని పాతపట్నం ఎక్సైజ్ ఎస్సై బి.శ్రీనివాసరావు అన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ రత్నకుమారి, ఎంఈవో తిరుమలరావు పాల్గొన్నారు. ★ మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ తెలిపారు. కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు.

సూర్య
www.suryaa.com
21 Jun 2026 - Page 17

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....

## – స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర..– యోగ డే...– నషా ముక్త్ భారత్ అభియాన్...

నరసన్నపేట, జూన్ 20, మేజర్ న్యూస్:నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ పెద్దాడ లత ఆధ్వర్యంలో నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం అందుతుందని, ప్రతి వ్యక్తి స్వచ్ఛందంగా పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలి ఆమె విజ్ఞప్తి చేశారు. యోగ డే సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. పూర్వీకుల నుంచి వచ్చే యోగ ప్రక్రియలో ప్రజలంతా విరివిగా పాల్గొని ఆమె సూచించారు. యోగాతో అందరికీ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. నషాముక్త్ భారత అభియాన్ కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. మత్తు పానీయాలు మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు అధ్యాపకులు కలిసి నషా ముక్త్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శాంతిహెమ్, అధ్యాపకులు ధిల్లీ శ్వరరావు, రవికుమార్, భోగేశ్వరరావు, త్రినాధ రావు, పూజా భరద్వాజ్, నాగరాజు, పవిత్ర, కృష్ణవేణి విద్యార్థులు పాల్గొన్నారు



